తెలుగు దిన పత్రిక
https://aksharagalam.com
అక్షరగళం
నిజం..నిర్భయంగా
గ్రేటర్ -హైదరాబాద్
శనివారం 10, జనవరి 2026



సి మిత్ర పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపి సజ్జనార్, ఇతర పోలీసు అధికారులు



## సైబర్ బాధితులకు డిజిటల్ కవచం...

# 'సీ-మిత్ర' సేవలు

- ఇక హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో
- సైబర్ బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేదు
- 'సీ-మిత్ర'తో ఇంటి నుంచే ఎఫ్ఐఆర్
- దేశంలోనే తొలిసారి వర్చువల్ పోలీస్ విధానం
- ఏఐతో ఫిర్యాదు తయారీ పోస్టుతో ఎఫ్ఐఆర్
- 1930కు కాల్ చేస్తే మీకే కాల్ చేసే పోలీస్
- 3 లక్షల లోపు కేసులకు జీరో ఎఫ్ఐఆర్
- సైబర్ మోసాలకు టెక్నాలజీతో ఎదురుదాడి

అక్షరగళం, హైదరాబాద్: డిజిటల్ మోసాల ముప్పు రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో సైబర్ నేర బాధితులకు గట్టి భరోసా కల్పించేలా హైదరాబాద్ పోలీసులు విప్లవాత్మక వ్యవస్థను అమలు చేశారు. 'సీ-మిత్ర' పేరుతో ప్రారంభించిన ఈ వర్చువల్ హెల్ప్‌డెస్క్ ద్వారా ఇకపై సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడం నుంచి ఎఫ్ఐఆర్ నమోదు వరకూ అన్నీ ఇంటి నుంచే పూర్తి చేసుకోవచ్చు. ఇది దేశంలోనే తొలిసారి అమలులోకి వచ్చిన విధానం కావడం విశేషం. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ బాధితులు ఈ సేవల్ని ఉపయోగించు కోవచ్చు.

### స్టేషన్‌కు వెళ్లకుండానే..

సైబర్ మోసం జరిగితే బాధితులు ఇప్పటి వరకు 1930కు ఫోన్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైం పోర్టల్‌లో ఫిర్యాదు చేయడం మాత్రమే చేయగలిగేవారు. కానీ ఎఫ్ఐఆర్ నమోదు కోసం తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాల్సి వచ్చేది. సీ-మిత్ర తో ఆ సమస్యకు తెరపడింది. 1930కు కాల్ చేస్తే, సీ-మిత్ర బృందంలోని వర్చువల్ పోలీస్ ఆఫీసర్లు బాధితుడికి స్వయంగా ఫోన్ చేసి, ఫిర్యాదు నమోదు ప్రక్రియను పూర్తిగా వర్చువల్‌గా నిర్వహిస్తారు. ఫిర్యాదులో ఏమి రాయాలి? ఏ సెక్షన్లు వర్తిస్తాయి? అన్న సందేహాలు ఇక అవసరం లేదు. సీ-మిత్ర బృందం ఏఐ టెక్నాలజీ




సి మిత్రా వివరాలను వెల్లడిస్తున్న సిపి సజ్జనర్

సహాయంతో బాధితుడి వివరాలను సేకరించి, చట్టబద్ధంగా సరైన ఫిర్యాదు డ్రాఫ్ట్‌ను తయారు చేసి పంపిస్తుంది. బాధితుడు దానిని ప్రింట్ తీసుకుని సంతకం చేసి పోస్టు, కొరియర్ లేదా సైబర్ క్రైం స్టేషన్‌లోని డ్రాప్ బాక్స్ ద్వారా పంపిస్తే సరిపోతుంది.

### 3 లక్షల లోపు కేసులకు జీరో ఎఫ్ఐఆర్


సీ-మిత్ర విధానంలో 3 లక్షల రూపాయల లోపు సైబర్ మోసాలపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్‌కు కేసును బదిలీ చేస్తారు. 3 లక్షలకు మించిన కేసులు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లోనే నమోదు చేస్తారు. దీని వల్ల ఫిర్యాదుల ఆలస్యం కాకుండా చట్టపరమైన ప్రక్రియ మొదలవుతుంది.

మిగతా.. 2లో

## ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

- బిఆర్ఎస్ నాయకులు

అక్షర గళం, కుత్బుల్లాపూర్ : ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సేవకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు డివిజన్లలోని వివిధ కాలనీలకు చెందిన పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందలేక అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్వోసీ మంజూరు చేయించి అట్టి పత్రాలను శుక్రవారం ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ నాయకులు లబ్దిదారులకు చింతల్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎల్వోసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ప్రైవేట్ వైద్యం చేయించుకోలేని అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ కి చెందిన ఎస్. వెంకటమ్మ కు రూ. 2 లక్షలు, జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్ పురి కాలనీ కి చెందిన సంజీకోటై కేదార్ వేలుకు రూ.1.10 లక్షలు, సూరారం కాలనీ డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన చిక్కోటి సరస్వతి కి రూ.2.00 లక్షలు, జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం సీపీఆర్ కాలనీకి చెందిన పొన్నాల నవీన్ రూ.2.00 లక్షలు ఎల్ఓసి చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్ , శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కస్తూరి బాల్ రాజ్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు , కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ సాయి, శశిధర్ ముదిరాజ్, ఎండీ.ఆజం, సయ్యద్ సాజిద్, మెట్ల శ్రీను, సమ్మయ్య నేత, కాలే గణేష్, సంపత్ గౌడ్, బాలమల్లేష్ , ముంతాజ్ అలీ మూసా ఖాన్, చిన్నా చౌదరి, ప్రసాద్, ప్రభుదాస్, లక్ష్మణ్, భద్రప్ప, ముకుందం , శివా నాయక్, శ్రీను, గౌస్ తదితరులు పాల్గొన్నారు.




సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గుంతల రోడ్లపై బిజెపి నిరసన

- బావర్చి సర్కిల్ నుంచి అలీఫ్ సర్కిల్ వరకు క్షేత్రస్థాయి పరిశీలన
- రోజూ లక్షల మంది ప్రయాణించే రహదారి గుంతలతో నరకప్రాయంగా మారిన ప్రయాణం
- అధికారుల తీరుకు నిరసనగా గుంతల రోడ్లపై బైఠాయింపు
- తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి : ప్రగతి నగర్ బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి డిమాండ్

అక్షరగళం, నిజాంపేట్: కనీస మరమ్మతులకు నోచుకోలేకుండా అధ్వానంగా మారిన గుంతల రోడ్ల ను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిజాంపేట బిజెపి ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో బిజెపి నేతలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ డివిజన్‌లో అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని భారతీయ జనతా పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బావర్చి సర్కిల్ నుంచి అలీఫ్ సర్కిల్ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన స్థానిక బిజెపి నాయకులు, రోడ్ల దుస్థితిని స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజూ లక్షలు



రోడ్లపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బిజెపి నేతలు



అధ్వాన రోడ్లను రిపేర్ చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రగతి నగర్ బిజెపి నేతలు

పైగా ప్రజలు ప్రయాణించే ఈ కీలక రహదారి గుంతలతో నిండిపోవడం వల్ల ట్రాఫిక్ అంతరాయాలు పెరిగి, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధప్రాతిపదికన గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు.

### బూటకపు హామీలతో..

కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి, గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరినే కొనసాగిస్తూ ప్రజల మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేస్తోందని నరేంద్ర చౌదరి విమర్శించారు. జేఎన్టీయూ--ప్రగతి నగర్ రోడ్డు విస్తరణపై అప్పట్లో అసెంబ్లీలో చర్చ జరిగినప్పటికీ, నేటికీ ఒక తట్టెడు మట్టి కూడా వేయలేదని గుర్తు చేశారు. ప్రజల భద్రతను పక్కనపెట్టి పాలకులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, గుంతలను వెంటనే పూడ్చి ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. గుంతల రోడ్లపై బైటాయించి ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, జిల్లా నాయకులు డాక్టర్ ఎం.ఆర్.ఎస్. రాజు, సుబ్బారావు సుమన్ రావు, రచ్చ చక్రధర్, జక్కుల రవి యాదవ్, మందపాటి శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు సాయి కిషోర్, మదన్ గౌడ్, ఉపాధ్యక్షులు శివకుమార్ గుప్తా, కార్యదర్శి లక్కు, సీనియర్ నాయకులు వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం




# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హన్మంత్ రెడ్డి

**అక్షర గళం, (కుత్బుల్లాపూర్):** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. అట్టి చెక్కులను శుక్రవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండి గౌస్‌కి రూ.50,000, అక్కినబోయిన మణెమ్మ కి రూ.60,000, గో దే ఆకాష్‌కి రూ.60,000లు, శనిగరం వరుణ్ కుమార్ కిరూ.33, 500, దప్పు బాబు రావుకి రూ.52,500లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# కొంపల్లి సర్కిల్‌లో ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్

- జనవరి 12, 13 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం

**అక్షరగళం, కొంపల్లి:** సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు డివిజన్ లలో "మేఘా ఎలక్ట్రానిక్ – వేస్ట్ క్లీనినెస్ డ్రైమ నిర్వహించినట్లు కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. జనవరి 12, 13 తేదీల్లో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని కొంపల్లి సర్కిల్‌లోని నాలుగు డివిజన్లలో ప్రత్యేక సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు తమ ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో ఉపయోగం లేకుండా పడి ఉన్న పాత మొబైళ్లు, టీవీలు, కంప్యూటర్లు, ఫ్యాన్లు, మిక్సర్లు, ఛార్జర్లు వంటి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పై కేంద్రాలకు తీసుకువచ్చి అందజేయవచ్చని, ఇంటి వద్ద పెద్ద పరిమాణంలో ఈ–వేస్ట్ ఉంటే, సంబంధిత డివిజన్ ఇన్‌చార్జ్‌లకు ఫోన్ చేస్తే, ప్రత్యేక వాహనం ద్వారా వారి ఇంటి వద్దకే వచ్చి వాటిని సేకరిస్తామని వెల్లడించారు. పరిశుభ్రమైన నగరం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి కొంపల్లి సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ సహకరించాలని జీహెచ్ఎంసీ కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

**ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలు ఇవే**

కొంపల్లి – కొంపల్లి కమ్యూనిటీ హాల్, ఇన్‌చార్జ్: ఈ. కిషోర్ (SFA) 9951429997
దూలపల్లి – దూలపల్లి వార్డ్ ఆఫీస్, ఇన్‌చార్జ్: ఎం. మహేష్ (SFA) 9704378453
సుభాష్ నగర్ – వార్డ్ ఆఫీస్, ఇన్‌చార్జ్: ప్రవీణ్ (SFA)8686096234
సాయిబాబా నగర్ – రామ్‌లీల మైదాన్, ఇన్‌చార్జ్: స్వామీదాస్ (SFA) 9908963092

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

### కుత్బుల్లాపూర్ కమిషనర్ సందీప్ కుమార్ ఝూను కలిసిన మాజీ ఎమ్మెల్యే

**అక్షర గళం, (కుత్బుల్లాపూర్):** పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ శుక్రవారం అన్ని డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులతో కలిసి కుత్బుల్లాపూర్ కమిషనర్ సందీప్ కుమార్ ఝూని కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24డివిజన్లకు సంబంధించిన పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు పెండింగ్‌లో ఉన్న రోడ్డు వర్క్స్, కమ్యూనిటీ హాల్లు, పార్కుల అభివృద్ధి, మహిళా భవనాలు, కాంపౌండ్ వాల్స్, వీధి లైట్లు, డ్రైనేజి సీసి కెమెరాలు త్వరతగతిన పూర్తి చేయాలని కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా పాలనా సౌలభ్యం కోసం కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పాటు చేసి, 24డివిజన్లను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత 10ఏళ్ల బిర్ఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ పూర్తిగా నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారాని విమర్శించారు.



కుత్బుల్లాపూర్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన

# సైబర్ బాధితులకు డిజిటల్ కవచం... 'సీ-మిత్ర' సేవలు

మొదటి పేజీ తరువాయి..

1930 మరియు సైబర్ పోర్టల్‌కు వచ్చే ఫిర్యాదుల్లో ఇప్పటివరకు కేవలం 18 శాతం మాత్రమే ఎఫ్ఐఆర్‌లుగా మారుతున్నాయి. సీ–మిత్ర ద్వారా ఈ శాతాన్ని 100కు తీసుకెళ్లాలనే లక్ష్యంతో హైదరాబాద్ పోలీసులు ఈ వ్యవస్థను రూపొందించారు. దీనివల్ల బాధితులకు న్యాయం వేగంగా అందడమే కాకుండా, పోలీసులకు దర్యాప్తుపై పూర్తి దృష్టి పెట్టే అవకాశం లభిస్తుంది.

**నకిలీ కాల్స్ పట్ల హెచ్చరిక**

సీ–మిత్ర కాల్స్ కేవలం 040–4189–3111 నుంచే వస్తాయని పోలీసులు స్పష్టం చేశారు. వాట్సాప్ మెసేజ్‌లు 87126 సిరీస్ నుంచే వస్తాయి. సీ–మిత్ర సిబ్బంది ఎప్పటికీ ఓటీపీలు, డబ్బులు అడగరని , మోసపూరిత కాల్స్ కు స్పందించి మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు పోలీసులు.

# ఎస్ఎస్ఐఎంలో ముగిసిన 27వ 'సమన్వయ్ణ ఫెస్ట్

**అక్షరగళం, కొంపల్లి:** శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన 27వ 'సమన్వయ్ణ మేనేజ్మెంట్ ఫెస్ట్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మార్కెటింగ్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్స్, బిజినెస్ క్విజ్, వ్యూహాత్మక నిర్ణయాలు వంటి 13 ఈవెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రెండో రోజు ఫైనల్ రౌండ్లు, అవార్డు ప్రదానం, వాలెడిక్టరీ కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డబ్ల్యుటీడబ్ల్యు సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ బొద్దు మాట్లాడుతూ, ఇలాంటి మేనేజ్‌మెంట్ ఫెస్టులు విద్యార్థుల్లో నాయకత్వం, జట్టు సమన్వయం, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందిస్తాయని అన్నారు.




ముగింపు వేడుకలలో అతిథులతో విద్యార్థి బృందం

విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఢ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి, వైస్ ప్రెసి డెంట్ దీపికా సంపతి, ఇంచార్జి డైరెక్టర్ డా. ఎన్ఆర్కెఎస్ చక్రవర్తి, సమన్వయ్ కోఆర్డినేటర్లు డా. పవన్ పటేల్, మాధవ్ మూర్తి, డా.పి.గౌరీ కుసుమ, డా. కామేశ్వరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# అధునాతన సౌకర్యములతో జిల్లా ఆసుపత్రికి పరికరాలు అందజేత

**అక్షర గళం, మల్కాజ్గిరి:** మల్కాజ్గిరి జిల్లా ఆసుపత్రిలో జన కళ్యాణ సమాఖ్య, జె కె ఎస్. మిత్సుబిషి ఎలివేటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సి ఎస్ అర్ సహాయ సహకారములతో జిల్లా ఆసుపత్రికి అధునాతన సౌకర్యములతో ఆపరేషన్ థియేటరులో వైద్యసౌకర్యం కొరకు పరికరములు అందించారు.. ఈ కార్యక్రమంలో మిత్సుబిషి నుంచి రీజినల్ హెడ్ ముహిదీన్ అబ్దుల్ ఖాదర్, అడ్వైజరీ మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ , సిబ్బంది, జిల్లా ఆసుపత్రి సూపరింటెండ్ డా. సునీత, జి జి హెచ్ సూపరింటెండ్ డా. రాధ, ఎ ఒ డా. సంగీత్, అర్ ఎం ఓ డా. శివకిరణ్ , మెడికల్ సిబ్బంది, అదే విధముగా జన కళ్యాణ సమాఖ్య జె కె ఎస్ నుండి సి ఇ ఒ అయినటువంటి నిఖిల్ వర్గీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఎమ్మెల్యేను కలసిన నూతన పాలకవర్గం

**యాచారం, అక్షరగళం:** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామపంచాయతీ నూతన పాలక వర్గం సర్పంచ్ నీలం ఝన్సీ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని నగరంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. పాలకవర్గ సభ్యులు జనరంజకమైన పాలన కొనసాగించి, రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముప్పిడి రమేష్, వార్డు సభ్యులు హనుమండ్ల గణేష్, అనుకొండ శ్రీశైలం తదితరులున్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా..

### మంథన్ గౌరెల్లి సర్పంచ్ అరవింద్ నాయక్

**యాచారం, అక్షరగళం:** ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని మంథన్ గౌరెల్లి గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం గ్రామంలోని పదోవ వార్డులో నీటి సమస్యను బోరు మరమ్మతులను చేపించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ... విద్య, వైద్యం, మౌలిక వసతులు, మంచినీటి సౌకర్యం దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి, ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులున్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన

**యాచారం, అక్షరగళం:** యూరియా బుకింగ్ యాప్, రైతు సంబంధిత పథకాలపై రైతులకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అవగాహన సదస్సును వ్యవసాయశాఖ అధికారి రవినాథ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... వ్యవసాయ పనుల కోసం రైతులకు ఏ మేరకు యూరియా అవసరమో ఆ మెరకు యూరియాను ఇంటి వద్ద నుంచి పోన్ యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని తెలిపారు. రైతులు యూరియా లభ్యత విషయంలో ఎలాంటి అపోహాలను నమ్మవద్దని సకాలంలో యూరియా సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాధరాణి, తహసీల్దార్ అయ్యప్ప, ఎంపీవో, వ్యవసాయశాఖ అధికారులు తదితరులున్నారు.







## ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి - 7 కోట్ల 40 లక్షలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**యాచారం, అక్షరగళం:**
ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో నూతన తహసీల్దార్ భవనాన్ని, మున్సిపాలిటీలో 7 కోట్ల 40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలోనే పల్లెలకు, పట్టణాలకు మహర్దశ పట్టిందన్నారు. మున్సిపాలిటీ లోని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా రోడ్లు డ్రైనేజీ, తాగునీటి సరఫరా, సిసి రోడ్లు, పారిశుధ్య పనులకు మొదటి ప్రాధాన్యతన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజల అవసరాల నిమిత్తం కొరకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంత రెడ్డి, ఎమ్మార్వో సునీత, ఏసీపీ కేపివి రాజు, సీఐ మహేందర్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### తక్కళ్లపల్లి గ్రామ సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డి

### ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**యాచారం, అక్షరగళం:** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తక్కళ్లపల్లి గ్రామ సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డిఅన్నారు. తత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడానికి తత్వ ఆసుపత్రి వైద్యులు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సువర్ణ, ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, గ్రామస్థులు తదితరులున్నారు.



## బిఎస్పి అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా గోరేటి కుమార్

**యాచారం, అక్షరగళం:**
బహుజన సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన గోరేటి కుమార్ ఎన్నికయ్యారు. శుక్రవారం బిఎస్పి అసెంబ్లీ అధ్యక్షులు గుండె శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత్ గార్డెన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో జిల్లా ఇంచార్జులు పల్లాటి రాములు, రవికుమార్, శాంత, గ్యార మల్లేష్‌లు అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా గోరేటి కుమార్, ప్రధాన కార్యదర్శిగా వద్దిగళ్ల బాబు, సహాయకార్యదర్శి చెరుకూరి కర్ణాకర్‌లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తమపై నమ్మకంతో నియోజకవర్గ స్థాయి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. పార్టీని మరింత బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేయనున్నట్లు గోరేటి కుమార్ తెలిపారు.